# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: తెలంగాణ సంపుటి : 1 సంచిక : 10 సోమవారం 19- 8-2024 పేజీలు : 4 వెల రూ.- 3


## రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్



అమరావతి: **మనవెలుగు**

రక్షాబంధన్ సందర్భంగా మహిళాలోకానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ పండుగ అని అన్నారు. కుటుంబ బాంధవ్యాలకు అధిక ప్రాధాన్యమిచ్చే మన భారతీయులకు శ్రావణ పౌర్ణమినాడు వచ్చే ఈ రాఖీ పండుగ ఒక ఆనందాల వేడుక అని వెల్లడించారు. ఈ పర్వదినం సందర్భంగా అక్కాచెల్లెళ్లు అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## కోల్‌కతా హత్యాచారంపై సుప్రీంకోర్టు విచారణ

- సుమోటోగా తీసుకున్న కోర్టు
- రేపు సీజేఐ ధర్మాసనం ముందుకు
- నిందితుడికి మానసిక పరీక్షలు
- శాంతిభద్రతలపై ప్రతి 2గంటలకు
- రాష్ట్రాలు నివేదిక పంపాలి: కేంద్రం
- హడావుడిగా నా బిడ్డ అంత్యక్రియలు
- దీనిపై అనుమానాలు ఉన్నాయి
- న్యాయం జరిగేదాకా సాయం తీసుకోం
- ట్రైనీ డాక్టర్ తండ్రి వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, ఆగస్టు 18: **మనవెలుగు**
కోల్‌కతా హత్యాచారం ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ కేసుపై మంగళవారం విచారణ జరపనుంది. ఈ మేరకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో వివరాలను వెల్లడించారు.
20న విచారించనున్న కేసుల జాబితాలో ఇది కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కేసుపై ఇప్పటికే సీబీఐ దర్యాప్తు కొనసాగుతున్న విషయం తెలిసిందే. మరోవైపు, జూనియర్ డాక్టర్‌పై దారుణంగా లైంగికదాడికి పాల్పడి, హత్య చేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజయ్‌రాయ్‌కి ఆదివారం మానసిక పరీక్షలు జరిపారు. ఢిల్లీ నుంచి కోల్‌కతాకు వచ్చిన సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీకి చెందిన మానసిక విశ్లేషకులు ఈ పరీక్షలు నిర్వహించారు. కోల్‌కతా పోలీస్ విభాగంలో పౌర వలంటీర్‌గా 2019లో చేరిన సంజయ్‌రాయ్ ఇప్పటికి నాలుగుసార్లు పెళ్లిళ్లు చేసుకున్నాడని, అతడొక తిరుగుబోతు అని, బాక్సింగ్‌లో ప్రవేశం ఉందని వెల్లడైంది. తాజా ఘటన అనంతరం ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ పదవి నుంచి వైదొలిగిన సందీప్ ఘోష్‌ను సీబీఐ అధికారులు ఆదివారం కూడా విచారించారు. ఆయన ఫోన్‌కాల్స్ వివరాలను పరిశీలిస్తున్నారు. హత్యాచారం ఘటన జరిగిన ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ వార్డులో సీబీఐ దర్యాప్తు బృందం త్రీడీ లేజర్ మ్యాపింగ్ నిర్వహించింది.

## నేడు తొలిసారి నెల్లూరుకు సీఎం చంద్రబాబు..



నెల్లూరు: ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు ఇవాళ (సోమవారం) తొలిసారి నెల్లూరు జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు.పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సోమశిల ప్రాజెక్ట్‌ను ముఖ్యమంత్రి పరిశీలించనున్నారు. స్పిల్‌వే, ఆప్రాన్, దెబ్బతిన్న రక్షణ కట్టడాలను చంద్రబాబు పరిశీలించనున్నారు. సోమశిల గ్రామంలో ప్రజలు, ఇరిగేషన్ అధికారులతో కలిసి ప్రజావేదికలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పర్యటించనున్న ప్రాంతాల్లో భద్రతను, బందోబస్తుకు జిల్లా ఎస్పీ, కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ తిరుపతి జిల్లాలోని శ్రీసిటీ ప్రత్యేక ఆర్థిక మండలిని సందర్శించనున్నారు. ఈ సందర్భంగా రూ.1,570 కోట్ల పెట్టుబడులతో, 8,480 మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయిలో ఏర్పాటైన 15 పరిశ్రమలను ఆయన ప్రారంభించనున్నారు. అలాగే రూ.900 కోట్ల పెట్టుబడులతో 2,740 మందికి ఉద్యోగాలు కల్పించే 7 పరిశ్రమలకు భూమిపూజ చేయనున్నారు.


## ఉక్కపోతలో వాన పలకరింత

- రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు.. మెదక్‌లో 6.7 సెం.మీ.
- ఆదిలాబాద్, గజ్వేల్, భైంసాలలో దంచికొట్టిన వాన
- వేర్వేరుచోట్ల పిడుగుపాటుకు రైతు, గొర్రెల కాపరి మృతి



ఆసిఫాబాద్**మనవెలుగు** జిల్లా కాగజ్‌నగర్, సిర్పూర్ (టి)లో ప్రధాన రహదారుల్లో నీరు నిలిచింది. హైదరాబాద్‌లో హయత్‌నగర్ నుంచి సికింద్రాబాద్ వరకు భారీగా వర్ష పడింది. నిర్మల్ జిల్లా మామడలో 6.3 సెం.మీ. వానపడింది. ఏకధాటిగా రెండు గంటల పాటు వర్షం పడడంతో భైంసా తడిసి ముద్దయింది. కాగా, ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలం ఎల్లూరులో వరి నాట్లు వేస్తున్న రైతు సిడాం శ్రీనివాస్ (46)పై పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. నల్లగొండ జిల్లా దేవరకొండలో చెట్టు కింద నిల్చున్న గొర్రెల కాపరి సతీష్ (42) పిడుగుపడి ప్రాణాలు కోల్పోయాడు.

## బడుగు వీరులకు గొడుగు పట్టింది కేసీఆరే




మహబూబ్‌నగర్ అర్బన్/సిద్దిపేట టౌన్/రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 18 **మనవెలుగు** బడుగువీరులకు గొడుగు పట్టింది కేసీఆరేనని బీఆర్ఎస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 374వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి మాజీ మంత్రులు వీ శ్రీనివాస్‌గౌడ్, పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, కార్పొరేషన్ చైర్మన్లు పల్లె రవికుమార్, ఆంజనేయగౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, రామమూర్తి, రాంనర్సింహగౌడ్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడు తూ.. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని గతంలో ఎవరూ నిర్వహించలేదని, తెలంగాణం సాధించిన తరువాత కేసీఆర్ బడుగు, బలహీనవర్గాల వీరులకు, త్యాగధనులకు సముచి గౌరవం ఇచ్చారని చెప్పారు. సర్దార్ సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ సహా అనేకమంది త్యాగధనుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని గుర్తుచేశారు. సర్వాయి అసెంబ్లీ ప్రాంగణంలోనూ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రుణమాఫీ కానప్పుడు ఎవరు ఏట్లో దూకాలి?..



హైదరాబాద్, ఆగస్టు 18మనవెలుగు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులే రుణమాఫీ కాలేదు అంటున్నరని, దీన్ని బట్టి ఎవరు రాజీనామా చేయాలి? ఎవరు ఏటిలో దూకి చావాలో.. ఎవరికి చీము నెత్తురు లేదో.. ఎవరు అమరవీరుల స్థూపం దగ్గర ముకు భూమికి రాయాలో..ఎవరు రాజీనామా చెయ్యాలో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఎక్స్‌వేదికగా ప్రశ్నించారు.రాష్ట్రంలో పాక్షికంగా మాత్రమే రుణమాఫీ జరిగింది.. కోదండరెడ్డి, కోదండరాంరెడ్డి, ఆది శ్రీనివాస్ ముగ్గురూ రుణమాఫీ సంపూర్ణంగా కాలేదని చెప్తున్నదే తానూ చెప్పానని ఆయన స్పష్టం చేశారు. రూ. 31 వేల కోట్లు అని చెప్పి రూ.17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారు అని తాను అంటే రంకెలెందుకు వేస్తున్నారని మండిపడ్డారు.రుణమాఫీ అయి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎందుకు రోడ్డెకి నిరసనలు తెలియచేస్తున్నారని, సీఎం దిష్టిబొమ్మలు ఎందుకు దహనం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రతీ అంశాన్ని రాజకీయకోణంలో చూడటం, తొండి చేసైనా గెలిచామనే వైఖరి ప్రదర్శించడం అవివేకమే అవుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి కండ్లు తెరిచి, రుణమాఫీ ప్రక్రియను సమగ్రంగా పూర్తి చేసి రైతులందరికీ న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



గాజాపై ఇజ్రాయెల్

## దాడులు ఉధృతం

గాజాస్ట్రిప్, ఆగస్టు 18: మనవెలుగు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ పర్యటన నేపథ్యంలో గాజాపై ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేసింది. శనివారం అర్ధరాత్రి నుంచి జరిగిన బాంబింగ్‌లో 19 మంది మరణించినట్లు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది.కాల్పుల విరమణకు అమెరికా ప్రయత్నాల్లో భాగంగా ఆదివారం బ్లింకెన్ గాజాలో పర్యటించడానికి ముందు ఈ దాడులు జరగడం గమనార్హం!

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కండ్లు తెరిపించండి: కేటీఆర్

- రాష్ట్రంలో 40 శాతం మందికే రుణమాఫీ
- హామీ మేరకు 2 లక్షల రుణం మాఫీ చేయాలి
- రైతులను నిలువునా మోసగిస్తున్న రేవంత్‌రెడ్డి
- రుణమాఫీ పేరిట తెలంగాణలో నయవంచన
- 49 వేల కోట్లని చెప్పి 17 వేల కోట్లతో సరిపెట్టారు
- రైతుల ఆందోళనలతో రాష్ట్రం అట్టుడుకుతున్నది
- మాఫీ తీరుపై రాహుల్, ఖర్గేకు కేటీఆర్ లేఖాస్త్రం

హైదరాబాద్, ఆగస్టు 18 **మనవెలుగు** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో లక్షలాది మంది రైతులను దగా చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భగ్గుమన్నారు. అబద్ధాలు, అభూతకల్పనలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులను నిలువునా మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన రేవంత్‌రెడ్డి, ఎనిమిది నెలలుగా ఊరించి మూడు విడతలుగా మోసం చేసిన వైనాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు వారికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. మూడు దశల్లో కనీసం 40 శాతం కూడా రుణమాఫీ పూర్తిచేయకుండానే వందశాతం పూర్తయిందని ప్రకటించడం అబద్ధమని మండిపడ్డారు.



రుణమాఫీ పేరిట తెలంగాణలో నయవంచన జరిగిందని ఆధారాలను లేఖలో పొందు పర్చారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను లేఖలో ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల దగాపడ్డ లక్షలాది మంది రైతుల తరఫున లేఖ రాస్తున్నానని వివరించా రు. ప్రభుత్వం వైఫల్యాలను కూడా గొప్పగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
సోమవారం 19 ఆగష్టు 2024

# టాప్ కంపెనీకి టెన్షన్.. ఈ బీఎస్ఎన్ఎల్ ప్లాన్




ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల కోసం అనేక కొత్త ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్‌లు అపరిమిత వాయిస్ కాల్స్, డేటా వంటి ప్రయోజనాలను తక్కువ ధరలకే దీర్ఘ కాల వ్యాలిడిటీతో అందిస్తున్నాయి.ఇంత తక్కువ ధరలో ఎక్కువ రోజులు వ్యాలిడిటీ ఇచ్చే ప్లాన్‌లు టాప్ టెలికాం కంపెనీలలో దేనిలోనూ లేవు. అందుకే ఈ ప్లాన్‌తో టాప్ కంపెనీకి టెన్షన్ తప్పదు.బీఎస్ఎన్ఎల్ ప్రవేశపెట్టిన అద్భుతమైన రీఛార్జ్ ప్లాన్‌లలో రూ.997 ప్లాన్ ఒకటి. ఇది 160 రోజుల వ్యాలిడిటీని అందిస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులు రోజుకు 2జీబీ చొప్పున మొత్తం 320 జీబీ హై స్పీడ్ డేటాను పొందుతారు. అలాగే రోజూ 100 ఎస్ఎంఎస్‌లను ఉచితంగా పంపుకోవచ్చు. దేశంలోని ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత ఉచిత వాయిస్ కాల్స్‌ను ఆస్వాదించవచ్చు. ఈ ప్లాన్ దేశం అంతటా ఉచిత రోమింగ్, జింగ్ మ్యూజిక్, బీఎస్ఎన్ఎల్ ట్యూన్స్ వంటి అనేక విలువ-ఆధారిత సేవలతో వస్తుంది.ప్రైవేట్ టెలికాం కంపెనీలు తమ ప్రీపెయిడ్ ప్లాన్‌ల ధరలను పెంచడంతో చాలా మంది వినియోగదారులు బీఎస్ఎన్ఎల్‌కి మారుతున్నారు. ఇందుకు తగ్గట్టుగా ఈ ప్రభుత్వ టెలికాం కంపెనీ కూడా యూజర్లకు సేవలు అందించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పుడు దేశంలోని అన్ని టెలికాం సర్కిళ్లలో 4జీ సేవలను ప్రారంభించేందుకు సన్నద్ధమవుతోంది. కొన్ని రాష్ట్రాల్లో బీఎస్ఎన్ఎల్ 4జీ సర్వీస్ ఇప్పటికే అందుబాటులోకి వచ్చింది. త్వరలో 5జీ సేవలను కూడా ప్రారంభించే పనిలో ఉంది. 5జీ నెట్‌వర్క్ టెస్టింగ్ ఇప్పటికే ప్రారంభమైంది.

# టీడీపీ నేత హత్య కేసును ఛేదించిన పోలీసులు



కర్నూలు జిల్లా: టీడీపీ నేత శ్రీనివాసులు హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఆధిప త్యం కోసం టీడీపీ నేతలే హత్య చేసినట్లు నిర్ధారణ అయ్యింది. హత్యకు ఆధిపత్య పోరే కారణమని డీఎస్పీ శ్రీనివాసాచారి వెల్లడించారు.హత్య వెనకా రాజకీయ కోణం ఉంది. అందుకే అంత మొందించారు. టీడీపీకి చెందిన గుడిసె నరసింహులతో పాటు మరో ముగ్గురు హత్యకు కుట్ర పన్నారు. ఇద్దరు మైనర్లతో హత్య చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని డీఎస్పీ తెలిపారు. నలుగురు నిందితులను పత్తికొండ కోర్టులో రిమాండ్ చేసిన పోలీసులు.. మరో ఇద్దరిని జువైనల్ కోర్టుకు తరలించారు.శ్రీనివాసులను సొంత పార్టీ వారే దారుణంగా హత్య చేసినట్లు విచారణలో తేలింది. టీడీపీ పార్టీకి చెందిన నలుగురు వ్యక్తులతో పాటు, మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయ బయటపడింది. అయితే ఈ హత్యను మంత్రి నారా లోకేష్.. వైఎస్సార్‌సీపీకి అంటగట్టే ప్రయత్నం చేశారు. హత్య వెలుగులోకి రాగానే వైఎస్సార్‌సీపీ చేసిందంటూ ఎల్లో మీడియా సైతం నానా హంగామా చేసింది.శ్రీనివాసులను హత్య చేసిన వారు సొంత పార్టీ నాయకులే కావడంతో స్థానికంగా ఉన్న టీడీపీ నేతలు నోరు మెదపడం లేదు. ఈ సంఘటన ఆగస్టు 14 తేదీన జరిగింది.

# రొంపిచెర్లలో టీడీపీ నేతల బరితెగింపు



చిత్తూరు జిల్లా: రొంపిచెర్లలో టీడీపీ నేతలు బరితెగించారు. వైఎస్సార్‌సీపీ నేత వెంకటరమణ షాప్‌పై టీడీపీ నేతలు దాడి చేశారు. షాపుపై దాడి చేసి సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు .దాడిని అడ్డుకున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఓబులేసుపైనా దాడి చేశారు. టీడీపీ నేతల దాడిలో ఓబులేసుకు తీవ్ర గాయాలు కావడంతో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదును పోలీసులు స్వీకరించకపోవడంతో ఎస్పీకి ఫిర్యాదు చేశారు.టీడీపీ నేతల వేధింపులకు మహిళ మృమరో ఘటనలో టీడీపీ నేతల వేధింపులు తట్టుకోలేక మహిళ మృతిచెందింది. కుప్పం కేజీబీవీలో ఆయాగా పనిచేస్తున్న సెల్వమ్మను పనికిరావద్దని టీడీపీ నేతలు చెప్పడంతో మనస్తాపానికి గురైంది. వాటర్ సంపులో పడి ఆయా సెల్వమ్మ అనుమానాస్పదంగా మృతిచెందింది. ఆమె మృతికి టీడీపీ నేతలే కారణమని కుటుంబ సభ్యులు అంటున్నారు. చిత్తూరు జిల్లా: రొంపిచెర్లలో టీడీపీ నేతలు బరితెగించారు. వైఎస్సార్‌సీపీ నేత వెంకటరమణ షాప్‌పై టీడీపీ నేతలు దాడి చేశారు. షాపుపై దాడి చేసి సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు.దాడిని అడ్డుకున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఓబులేసుపైనా దాడి చేశారు. టీడీపీ నేతల దాడిలో ఓబులేసుకు తీవ్ర గాయాలు కావడంతో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదును పోలీసులు స్వీకరించకపోవడంతో ఎస్పీకి ఫిర్యాదు చేశారు.టీడీపీ నేతల వేధింపులకు మహిళ మృతిమరో ఘటనలో టీడీపీ నేతల వేధింపులు తట్టుకోలేక మహిళ మృతిచెందింది. కుప్పం కేజీబీవీలో ఆయాగా పనిచేస్తున్న సెల్వమ్మను పనికిరావద్దని టీడీపీ నేతలు చెప్పడంతో మనస్తాపానికి గురైంది. వాటర్ సంపులో పడి ఆయా సెల్వమ్మ అనుమానాస్పదంగా మృతిచెందింది. ఆమె మృతికి టీడీపీ నేతలే కారణమని కుటుంబ సభ్యులు అంటున్నారు.

# స్పా సెంటర్ల మాటున గలీజు దందా!

హైదరాబాద్: నగరంలో స్పా సెంటర్ల ముసుగులో వ్యభిచార దందా యథేచ్ఛగా సాగుతోంది. చందానగర్‌లో స్పా కేంద్రాలపై పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు.నలుగురు మహిళలు, ముగ్గురు విటులను అదుపులోకి తీసుకున్నారు.మరోవైపు కేపీహెచ్‌బీలోని సెలూన్ షాప్‌పై పోలీసులు దాడులు చేయగా.. సెలూన్, స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు బట్టబయలలైంది. ముగ్గురు యువతులు, ఇద్దరు విటులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వ్యభిచార కూపాలుగా మారిన స్పా సెంటర్లపై పోలీసులు దాడులు కొనసాగిస్తున్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న స్పా సెంటర్లనే కాకుండా.. వాటిల్లో వ్యభిచారం కోసం ప్రత్యేక గదుల్ని ఏర్పాటు చేయడాన్ని పలు స్పా సెంటర్లలో గుర్తించారు.గత నెలలో ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ స్టేషన్ల పరిధిలో లైసెన్సు లేకుండా నిర్వహిస్తున్నారని సమాచారంపై దాడులు చేశారు. జీహెచ్ఎంసీ లైసెన్స్‌లతో పాటు సీసీ కెమెరాల డీవీఆర్‌లు, ప్రొఫెషనల్ థెరపిస్ట్‌లు లేకపోవడం, కస్టమర్ల ఎంట్రీ రిజిస్టర్ సైతం లేవని తేలింది.

# ‘మీరేం ముఖ్యమంత్రి’.. మమతా బెనర్జీపై సంచలన ఆరోపణలు



కోల్‌కతా: కోల్‌కతా ఆర్‌జీకార్ ఆస్పత్రి ఉదంతంపై సీఎం మమతా బెనర్జీ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. న్యాయం చేయాల్సిన వ్యక్తే.. న్యాయం కావాలని రోడ్డెక్కడంపై పలువురు దీదీపై దుమ్మెత్తి పోస్తున్నారు.ఈ తరుణంలో సీఎం మమతా బెనర్జీపై ఆర్‌జీకార్ ఆస్పత్రి బాధితురాలి తల్లిదండ్రులు సంచలన వ్యాఖ్యలు చేశారు.
తమ కుమార్తె కేసు విషయంలో కోల్‌కతా పోలీసులు వ్యవహరించిన తీరు చూసి దీదీపై నమ్మకం పోయిందన్నారు. హత్యదంతంలో నిందితుల్ని గుర్తించేందుకు సీబీఐ కనీసం ప్రయత్నిస్తోందని బాధితురాలి తండ్రి ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ సందర్భంగా తన కుమార్తె డైరీలోని ఒక పేజీని తాను సీబీఐకి అందజేశానని, అయితే అందులోని విషయాలను చర్చించేందుకు ఆయన నిరాకరించారు.

దీదీపై నమ్మకం పోయింది

న్యాయం కోసం మమతా బెనర్జీ చేస్తున్న ఆందోళనపై బాధితురాలి తండ్రి మాట్లాడుతూ.. ‘మొదట్లో నాకు ఆమెపై పూర్తి విశ్వాసం ఉండేది. కానీ ఇప్పుడు లేదు. ఎందుకంటే ముఖ్యమంత్రి హోదాలో న్యాయం చేయాల్సిన వ్యక్తే..న్యాయం కావాలని కోరుతూ రోడ్డెక్కారు. ఈ కేసుపై బాధ్యత వహించాల్సిన ఆమె ఏమీ పట్టించుకోలేదు.

ఎందుకీ ద్వంద వైఖరి

‘మాకు న్యాయం కావాలి అని సీఎం మమతా బెనర్జీ అంటున్నారు. కానీ అదే మాట చెబుతున్న సామాన్యులపై దాడులు చేస్తున్నారు. ఓ వైపు న్యాయం కోసం ఆందోళన చేస్తూనే.. అదే ఆందోళన చేస్తున్న సామాన్యుల్ని ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు’ ఎందుకు ఈ ద్వంద వైఖరి’ అని ప్రశ్నించారు.
ఈ సందర్భంగా మమతా బెనర్జీ పథకాలు కన్యాశ్రీ పథకం, లక్ష్మి పథకాలన్నీ నకిలీవి. ఎవరైతే ఈ పథకాలను పొందాలనుకుంటున్నారో, వాటిని పొందే ముందు దయచేసి మీ లక్ష్మి ఇంట్లో క్షేమంగా ఉందా? లేదా? అని చూడాలని కోరారు.అదే మాటకు కట్టుబడి ఉన్నాం మరోవైపు తమ కుమార్తెపై జరిగిన దాడి ఒక్కరు చేసింది కాదన్న అంశంపై బాధితురాలి తల్లిదండ్రులు స్పందించారు. ‘మేం మొదటి నుంచి చెబుతున్నాం. .మాట్లాడిన వారందరూ, ఎంబీబీఎస్ డాక్టర్లు కూడా.. ఇలా చేయడం ఒక్కరి వల్ల సాధ్యం కాదని అంటున్నారు’. తన కుమార్తెకు భద్రత కల్పించాల్సిన వ్యక్తులు తమ బాధ్యతను నిర్వర్తించడంలో విఫలమయ్యారని విచారం వ్యక్తం చేశారు.

# దారుణంగా అవమానించారు.. తట్టుకోలేకపోయా..?



ఢిల్లీ: జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ జేఎంఎంలో సీనియర్ నేత, మాజీ సీఎం చంపై సోరెన్ కాక రేపుతున్నారు. సీఎం పదవికి రాజీనామా చేసిన నెలన్నర రోజుల తర్వాత మీడియా ముందుకొచ్చారు.పార్టీలో తనకు అవమానం జరిగిందని, తట్టుకోలేక పోతున్నానని వివరించారు. హేమంత్ సోరెన్ బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత జరిగిన పరిణామాలను తెలిపారు.

ఏమన్నారంటే..?

‘హేమంత్ సోరెన్ బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. ముఖ్యమంత్రికి తెలియకుండానే ఎమ్మెల్యేల సమావేశం ఏర్పాటు చేశారు. సీఎల్పీ మీటింగ్‌కు మూడురోజుల ముందు నా కార్యక్రమాలను రద్దు చేశారు. ఓ ముఖ్యమంత్రి కార్యక్రమాలను ఇతరులు రద్దు చేయొచ్చా..? ప్రజాస్వామ్యం అంటే ఇదేనా..? నా నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఘోర అవమానానికి గురయ్యా అని’ చంపో సోరెన్ ఉద్వేగానికి గురయ్యారు.

బాధపడ్డా..

సీఎల్పీ సమావేశం తర్వాత చాలా బాధపడ్డా. ఏం జరిగిందో రెండు రోజుల వరకు నాకు అర్థం కాలేదు. నిశ్శబ్దంగా కూర్చొన్నా. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి ఏదైనా తప్పు చేశానా అని ఆలోచించా. అధికారం కోసం ఏ రోజు పాకులాడలేదు. కానీ నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. నా మనుషులు అనుకున్న వారే ఇలా చేశారు. ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన తర్వాత నాకు మూడు ఆప్షన్లు ఉండేవి. రాజకీయాల నుంచి వైదొలగడం, లేదంటే సొంతంగా సంస్థ ఏర్పాటు చేయడం, నాతో నడిచేందుకు ముందుకొచ్చే వారితో ప్రయాణం చేయడం. అలా ఓ నిర్ణయానికి వచ్చా. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల కన్నా ముందే మరో పార్టీలో చేరతా అని’ చంపై సోరెన్ స్పష్టం చేశారు.

ఆశ్చర్యపోయా..?

‘సీఎం పదవి నుంచి వైదొలిగినప్పటి నుంచి ఈ రోజు వరకు నాకు అన్ని అవకాశాలు ఉన్నాయి. సీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసి సీఎం పదవికి రాజీనామా చేయాలని కోరడంతో ఆశ్చర్యపోయా. అధికారం కోసం నేను ఏ రోజు పాకులాడలేదు. అందుకే వెంటనే పదవికి రాజీనామా చేశా. అది నా ఆత్మగౌరవాన్ని దారుణంగా దెబ్బతీసింది. నలభై ఏళ్లకు పైగా పార్టీలో పనిచేస్తే నాకు ఇచ్చిన గుర్తింపు ఇదా..?
ఇప్పుడే కాదు చాలా సందర్భాల్లో అవమానానికి గురయ్యా. ఆ తర్వాత ప్రత్యామ్నాయం గురించి ఆలోచించా అని’ చంపై సోరెన్ స్పష్టం చేశారు. చంపై సోరెన్ బీజేపీలో చేరతారని ఊహాగానాలు జోరందకున్నాయి. అందుకోసమే ఢిల్లీ వచ్చారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఆయన మాత్రం వ్యక్తిగత కారణాలతో హస్తిన వచ్చానని చెప్పుకుంటున్నారు.

# వివాహితపై అత్యాచారయత్నం చేసిన ముగ్గురి అరెస్టు..




ఏలూరు: ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహితపై అత్యాచారయత్నానికి పాల్పడిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఏలూరు డిఎస్పీ శ్రావణ్ కుమార్ వెల్లడించారు.మహిళలపై అత్యాచారాలు, హత్యాచారాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని డిఎస్పీ హెచ్చరించారు. ఈనెల 17న అర్ధరాత్రి మద్యం సేవించిన ముగ్గురు యువకులు మహిళపై అత్యాచారయత్నం చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే నిందితులను గంటల వ్యవధిలోనే అరెస్టు చేసినట్లు డిఎస్పీ వెల్లడించారు.
ఈ సందర్భంగా డిఎస్పీ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. “ చింతలపూడి మండలం ధర్మాజీగూడెంకు చెందిన మహిళ భర్త చనిపోవడంతో గత కొన్ని రోజులుగా మరో వ్యక్తితో సహజీవనం చేస్తోంది. అయితే పొట్టకూటి కోసం వీరిద్దరూ పది రోజుల క్రితం ఏలూరు నగరానికి వచ్చారు. హొటళ్లు, ఇతర ప్రదేశాల్లో పని చేస్తూ జీవిస్తున్నారు. నగరానికి కొత్తగా రావడంతో వారికి ఇంకా ఇళ్లు అద్దెకు దొరకలేదు. దీంతో వారు ఒకటో పట్టణ పరిధిలోని దేవాలయం ఆవరణలో ఉంటున్నారు. ఈనెల 17న రాత్రి నూతిపల్లి పవన్, నారపాటి నాగేంద్రబాబు, విజయ్ కుమార్ అనే ముగ్గురు వ్యక్తులు వారి వద్దకు వెళ్లారు. వారితో మాటలు కలిపి మహిళతో సహా అందరూ మద్యం తాగారు.అనంతరం ఆమె భర్త నిద్రలోకి జారుకోగానే ఆమెను పక్కకు తీసుకెళ్లారు. వివాహితపై అత్యాచారం చేసేందుకు ప్రయత్నించారు. ఆమె కేకలు విన్న భర్త, మరో స్థానికుడు ఆమెను కాపాడేందుకు వెళ్లడంతో నిందితులు పారిపోయారు.

# మంకీపాక్స్‌పై ప్రధాని మోదీ అప్రమత్తం..



ఢిల్లీ: పలు దేశాల్లో డేంజర్ బెల్స్ మోగిస్తున్న మంకీపాక్స్‌భారత్‌లోకి రాకుండా అడ్డుకునడమే లక్ష్యంగా ప్రధాని మోదీఆదివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే ఈ వ్యాధిపై ప్రపంచ దేశాలకు హెచ్చరికలు జారీ చేసింది. ద

ఈ నేపథ్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ డా.పీకే మిశ్ర నేతృత్వంలోని అధికారులతో బృందంతో ప్రధాని ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మంకీపాక్స్‌ని ఎలా ఎదుర్కోవాలనే విషయంపై అధికారులు సమీక్షించారు.మోదీ మాట్లాడుతూ.. “రాష్ట్రాల్లో టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలి. వ్యాధిని త్వరగా గుర్తించేలా చర్యలు చేపట్టాలి. ఈ ఏడాదిలో ప్రపంచ వ్యాప్తంగా 15,600 మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే మంకీపాక్స్‌తో 537 మంది మృతి చెందారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్య అత్యవసర స్థితిని ప్రకటించింది. భారత్‌లో ఈ ఏడాది ఒక్క మంకీ పాక్స్ కేసు కూడా నమోదు కాలేదు” అని తెలిపారు. ఆఫ్రికాలోని అనేక రాష్ట్రాల్లో మంకీపాక్స్ విస్తరిస్తున్న దృష్ట్యా ప్రపంచ ఆరోగ్య సంస్థ.. ను పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్ గా ప్రకటించింది.కేసులను సత్వరమే గుర్తించాలి..

కేసులను సత్వరమే గుర్తించేందుకు నిఘా పెంచాలని, సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ అధికారులను ఆదేశించారు.

## మా మండలానికి నీళ్లు ఇచ్చిన తర్వాతనే వేరే వైపుకు మరలించండి



భద్రాద్రి కొత్తగూడెం, ( మన వెలుగు ) ఆగస్టు 18 :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మహిళా సంఘాల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు వివిధ పార్టీ నాయకులు ఆదివారం జూలూరుపాడు మండలం వినోబా నగర్ లింకు కాలవ వద్ద మాట్లాడుతూ...2005 సంవత్సరం లో దుమ్ముగూడెం ప్రాజెక్టుతో మొదలై మధ్యలో సీతారామ ప్రాజెక్టుగా అవతరించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాని సస్యశ్యామలం చేయాలని ఉద్దేశంతో తవ్వినటువంటి కాలవను కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా రూట్ మ్యాప్ తీసుకువచ్చి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని ఆలోచనతో వినోద్ నగర్ వద్ద నుండి ఖమ్మం కు కాలువ తవ్వుతున్నారు జూలూరు పాడు మండలాన్ని పంట కాలువల ద్వారా ప్రతి చెరువును నింపిన తర్వాతనే వేరే జిల్లాకు తరలించాలన్ని మహిళ సంఘాలు కుల సంఘాల నాయకులు వివిధ పార్టీ నాయకు లు అన్నారు లేనిపక్షంలో రైతులను వివిధ పార్టీలను వివిధ కుల సంఘాల అన్నిటినీ కలుపుకొని భారీగా నిరసన కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భార తీయ గోర్ బంజారా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ మరియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మూడు నాగరాజ్ చౌహాన్ భానోత్ వీరన్న. మరియు బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు టిడిపి నాయకులు కారం బాబు మరియు సేవాలాల్ సేన సంఘం మండల అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్. పూణే పృధ్వి మరియు భారతీయ సర్వ సమాజ్ మహా సంఘం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కొడెం సీతాకుమారి మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ మహిళా అధ్యక్షురాలు కుదురుపాక నిర్మల సత్యవతి సీత తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం వైకుంఠ రథం విరాళం

**– సిఎస్ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభం**




పెగడపల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 18 : తండ్రి జ్ఞాపకార్థం సిఎస్ఎన్ ఫౌండేషన్ స్థాపించిన కుమారులు పెగడపల్లి మండలంలో పలు సేవకార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో దివంగత చింతకింది సత్య నారాయణ కుమారులు కిరణ్, కిషోర్,రఘు, ఆయన సతీమణి మాజి ఎంపీటీసీ చింతకింది అనసూర్య వైకుంఠ రథాన్ని గ్రామానికి విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సిఎస్ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. మండల ప్రజలు వైకుంఠ రథాన్ని ఉచితంగా వినియోగించు కోవచ్చని అన్నారు. అనంతరం సత్యనారాయణ 3వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు గ్రామస్తులు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు చింతకింది లక్ష్మణ్, జుంజూరు రాజమల్లు, ఎలగొండ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కొనుగోలు చేస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత


**13 క్వింటాల్ల బియ్యం, 4 ద్విచక్ర వాహనాలు, 4 సెల్ ఫోన్ లు స్వాధీనం**





మెట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 18 :
పిడీఎస్ రైస్ ను అక్రమంగా కొనుగోలు చేస్తూ రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఆదివారం వేంపేట్ లో ఇద్దరు నిందితులను పట్టుకొని వారి వద్ద 6 క్వింటాళ్ళ బియ్యం పట్టుకొని, వారిని విచారించగా వారందరు చుట్టుపక్కల గ్రామాల్లో తిరుగుతూ పిడిఎస్ రైస్ ను కొంటు మెట్ పల్లి పట్టణంలోని శాంతినగర్ కి చెందిన మారుతీ అనే వ్యక్తి కి అమ్ముతరాని, మారుతీ ఆ బియ్యాన్ని చుట్టుపక్కల పౌల్ట్రీ ఫార్మ్ లలో అమ్ముతాడని విచారణలో తేలింది.అనంతరం మారుతీ, మొటం రమేష్ లను మరో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 7 క్వింటల్ల బియ్యం స్వాధీన పరుచుకున్నట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. నిందితుల వివరాలు : నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి చెందిన కడమంచి అంజి,బాన్సువాడ కు చెందిన అ%శీ%డ్రాస్ గంగాధర్, మైలారం గ్రామానికి చెందిన మొట%శీ% రమేష్,మెట్ పల్లి కి చెందిన కొండపల్లి మారుతీ, మొత్తం 13 క్వింటాల్ల బియ్యం, 4 మోటార్ సైకిళ్ళు, 4 మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# బహుజన వీరుడు సర్వాయి పాపన్న
# బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



కరీంనగర్, ( మన వెలుగు ) ఆగస్టు 18 :
రాచరికపు వ్యవస్థ నీడలో జమీందారులు, జాగిర్ధాల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడు, దళిత బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించ వచ్చని నిరూపించిన సామాన్యుడు , మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న అని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. సర్వాయి వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ లోని మానేరు వంతెన వద్ద గల సర్వాయి పాపన్న విగ్రహానికి బిజెపి జిల్లా శాఖ ఘన నివాళులు అర్పించింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా సర్వాయి పాపన్న విగ్రహానికి , బిజెపి శ్రేణులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న పోరాటయోధుడని, ఆయన పోరాటానికి అంతర్జాతీయ ఖ్యాతి కూడా పొందారన్నారు. పాపన్న వీరత్వానికి గుర్తుగా లండన్ మ్యూజియం లో విగ్రహాన్ని పొందుపరిచారన్నారు. పాపన్న ధీరత్వం, వీరత్వం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ దండు కొమురయ్య పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర బండారి గాయత్రి పాదం శివరాజ్ కొమురె రవీందర్ రెడ్డి రవి గోపాల్ అడిశెల రాజు గుర్రం సంతోష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 41 సంవత్సరాల క్రితం మట్టి విగ్రహాల కుటీర పరిశ్రమగా మొదలైన శిల్పకళ కేంద్రం





జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 18 :
నిజామాబాద్ జిల్లా ఒడ్యాడు గ్రామానికి చెందిన పోలాపల్లి గంగాధర్ 1980లో కోరుట్ల పట్టణానికి ఉపాధి నిమిత్తం వచ్చారు స్వతహాగా శిల్పి కళాకారుడు అయిన గంగాధర్ బంక మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసేవాడు 1983 వ సంవత్సరం శిల్పకళా ఆర్ట్స్ పేరుతో కుటుంబ సభ్యుల సహకారంతో వినాయక విగ్రహాలను రూపుదిద్దేవారు ఈ క్రమంలో పిఓపి విగ్రహాలు మార్కెట్లో ఎక్కువగా, డిమాండ్ తో అమ్ముడుపోయేవి మట్టి విగ్రహాలను కొనే వారు తక్కువ కావడం పిఓపి విగ్రహాలకు మార్కెట్ అధికంగా ఉండడం తో పిఓపి విగ్రహాల తయారీ లో మెలుకువలు నేర్చుకోవడానికి బొంబాయి వెళ్లి అనతి కాలంలోనే మంచి విగ్రహాల తయారీ కళాకారునిగా పేరును గాంచి కోరుట్ల పట్టణంలో పిఓపి విగ్రహాల కేంద్రాన్ని ప్రారంభించి చిన్న చిన్న విగ్రహాల నుండి అతి భారీ విగ్రహాలను సైతం శిల్పకళ ఆర్ట్స్ ద్వారా క్రయవి క్రయాలు చేస్తున్నారు, నిత్య, విద్యార్థి లాగా శిల్పాలను రూపుదిద్దుతూ ప్రారంభంలో చిన్న కేంద్రంగా ఉన్న శిల్పకళ ఆర్ట్స్ శాకోప శాఖాలుగా విస్తరించి నేడు 16 నుండి 20 శిల్ప తయారీ కేంద్రాలతో వందలాదిమంది శిల్పులకు శిక్షణనిస్తూ జీవనోపాధిని కలిగిస్తున్నారు గణపతి నవరాత్రుల కు నెల రోజుల ముందు నుండి వివిధ ప్రాంతాలకు విగ్రహా లను చేరవేస్తూ వాహనదారులకు దినసరి కూలీలకు లోడింగ్ చేసే వారికి అన్ లోడింగ్ చేసే వారికి ఉపాధిని కలిగిస్తూ.నేటికీ కూడా సామాన్య శిల్ప కళాకారునిగా నిడంబరమైన జీవితం గడుపుతున్నారు వెయ్యిల సంఖ్యలలో గణపతి మరియు, దుర్గామాత విగ్రహాలు గంగాధర్ చేతిలో రూపుదిద్దు కొని నవరాత్రుల లో నిత్య పూజలు అందుకోవడం విశేషం విగ్రహాల తయారీ కొరకు ముడి సరుకులు రాజస్తాన్ కేరళ రాష్ట్రాల నుండి కొబ్బరి పీచు జిప్సం పదార్థాలను దిగుమతి చేసుకొని భారీ భారీ విగ్రహాలను తయారు చేస్తారు స్వతహాగా పకృతి ప్రేమికుడు అయినా గంగాధర్ కు మట్టి విగ్రహాలు చేయడమంటేనే చాలా ఇష్టమని ప్రకృతిలో లభించే రంగు లను వాడే వారమని నేటి సమాజానికి అనుగుణంగా విగ్ర హాలు సర్వాంగ సుందరంగా కనిపించడానికి కళాకారులు నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారని అన్నారు కోరుట్లలో తయారైన విగ్రహాలను జగిత్యాల జిల్లాలోనే కాకుండా కరీంనగర్ నిజామాబాద్, అదిలాబాద్,వరంగల్,నిర్మల్,కామారెడ్డి,బోధన్,హైదరాబాద్, తెలంగాణ సరిహద్దు మహారాష్ట్ర ప్రాంతాలకు కోరుట్లలో తయారైన గణేష్ మరియు దుర్గామాత విగ్రహాలకు ఆదరణ ఎక్కువగా ఉంటుందని గణేషు మండపాల నిర్వా హకులు స్వయంగా వచ్చి వారి అభిరుచికి నచ్చే విధముగా విగ్రహాలను తయారు చేయడం వలన సంవత్సరం మొత్తం విగ్రహాల తయారీలో నిమగ్నమై ఉంటా మనీ అన్నారు పిఓపి విగ్రహాలే కాకుండా దేశ నాయకుల విగ్రహాలను. దేవుళ్ళ విగ్రహాలను.సిమెంట్తో తయారు చేస్తూ శిల్పకళా కళాకారుల కు జీవనోపాధి కల్పిస్తున్నారు.

# చామన్ పల్లిలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**- విగ్రహ ఏర్పాటుకు 40 వేల రూపాయలు విరాళం - ఎమ్మెల్యే గంగుల కమలాకర్**





కరీంనగర్, ( మన వెలుగు ) ఆగస్టు 18 :
బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ఒక గౌడ కులానికే కాకుండా... బహుజనుల ఆస్తి అని అన్నారు. మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గీతా పారిశ్రామిక సహకార సంఘం, మరియు సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు గంగుల 40 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని సహాయ సహకారాలు అందిస్తానని హామి ఇచ్చారు. చాకలి ఐలమ్మ దొడ్డి కొంరమయ్య సర్వాయి పాపన్నల చరిత్రను వెలుగులోకి తెచ్చిన ఘనత బిఆర్ఎస్ దేనన్నారు ఎమ్మెల్యే గంగుల వారి చరిత్రను బాహ్య ప్రపంచానికి తెలిపేందుకు కార్యక్రమాలు చేపట్టామన్నారు. సర్వాయి పాపన్న వీర పురుషుడని ఆయన పుట్టిన తెలంగాణ గడ్డ పై నేను పుట్టడం అధృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎలాంటి టెక్నాలజీ లేని ఆ కాలంలోనే బహుజనులతో 12 వేల సైన్యాన్ని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడని కొనియాడారు. గోల్కొండ ఖిల్లా ను ఏలిన బహుజన బిడ్డ సర్వాయి పాపన్న అని అన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక



## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు



రాయికల్, ( మన వెలుగు ) ఆగస్టు 18 : రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో రేణుక గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి 374 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రేణుక గౌడ యువజన సంఘ సభ్యులు మాట్లాడుతూ 17వ శతాబ్దంలో పోరు విత్తనాలు నాటిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా బహుజన వర్గాలను ఏకం చేశాడు వరంగల్ జిల్లా లో 1650 ఆగస్టు 18న జన్మించాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ రాజరిక పునాదులను కదిలించిన ధీరోదాత్తుడు 12 మందితో మొదలైన సైన్యం 12 వేలకు చేరింది బహుజన వీరుడి పోరాట స్మృతులను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ పెద్దలు రేణుక గౌడ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలో పసికందు మృతదేహం లభ్యం



నిజామాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 18 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోని డ్రైనేజీలో పసికందు మృతదేహం లభించిన సంఘటన ఆదివారం మధ్యహ్నం చోటు చేసుకుంది. నిజామాబాద్ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం పక్కన ఉన్న డ్రైనేజీలో నవ జాత శిశువు ను పడేసి ఉంటారని అనుమానిస్తున్నారు. నవ జాత శిశువు పుట్టిన తరువాత డ్రైనేజీ పాలు చేయడంతో తల్లిధండ్రుల మానవత్వానికి స్థానికులు పలువురు పలు విధాలుగా మాట్లాడుకుంటున్నారు. స్థానిక పోలిస్లకు సమాచారం అందించడంతో పసికందు మృతదేహన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు


**- 12 ద్విచక్ర వాహనాలు, 20 సెల్ ఫోన్ లు, 36,800 నగదు స్వాధీనం**
**- 22 మందిపై కేసు నమోదు**



మెట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 18 : మండలంలోని రంగారావుపేట గ్రామ శివారులో పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించారు. గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న 22 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుండి రూ.36,800 నగదుతో పాటు 12 ద్విచక్ర వాహనాలు, 20 సెల్ ఫోన్లు స్వాధీనపరచుకొని వారి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**పాలాస రేణుక ఎల్లమ్మ టెంపుల్ వద్ద గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు**



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 18 : జగిత్యాల జిల్లా పొలాసలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా గౌడ యువజన సంఘ అధ్యక్షులు ఓల్లాల రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. 374 సంవత్స రాల క్రితం ఒక మహావీరుడికి జన్మనిచ్చింది ఈ నేల వీర తెలంగాణ,ఇక నుండి ఈ నేల మీద మొఘలుల,

దొరల దురాగతాలు ఇక చెల్లవని తెలంగాణ రాబిన్ హుడ్ సామాజిక విప్లవ కారుడు బహుజన చక్రవర్తి మొఘల్ చక్రవర్తి అయిన ఔరంగజేబు సైన్యానికి జమీందార్ల కు జాగిర్ దారులకు తాబే దారులకు దొరలకు వ్యతిరేకంగా 15 వేల మంది సైన్యంతో పోరాటం చేసి భారత దేశంలోనే మొట్టమొదటిగా సమసమాజ నిర్మాణానికి కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు అనపురపు సత్యనారాయణ, గౌడ యువజన సంఘం క్యాషియర్ బుర్ర వేణు గౌడ్, రాజేశం గౌడ్ , కొమురయ్య గౌడ్ , శంకర్ గౌడ్, గంగాధర్ గౌడ్,వంశీ గౌడ్, మహేష్ గౌడ్ ,శ్రీధర్ గౌడ్, సాయి గౌడ్, నాగరాజ్ గౌడ్, నితిన్ గౌడ్, సతీష్ గౌడ్, మరియు గౌడ కులస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సనాతన హిందూ ధర్మరక్షణ

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) ధ్యేయం



రాయికల్, ( మన వెలుగు ) ఆగస్టు 18 : దేశంకోసం, ధర్మంకోసం స్వయం సేవకులు కంకణబద్ధులై ఉండాలని విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకట్ నరసయ్య అన్నారు. రాయికల్ పట్టణములోని స్థానిక విద్దం పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రాయికల్ శాఖ రక్షాబంధన్ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ రక్షాబంధన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు తిరుకోవెల వెంకట నరసయ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ఈ విశ్వంలో కొన్ని లక్షల జీవకోటి ప్రాణులలో మానవ పుట్టుక ఉత్తమమైనదని, మానవునికి భగవంతుడు ఆలోచించే జ్ఞానం ఇచ్చాడు. ఆ జ్ఞానాన్ని భరతభూమి కోసం, సనాతన హిందూధర్మం ను, ప్రాచీన ఆచారాల, సాంప్రదాయాలను పాటించి ఆచరించుట మానవ జీవితం లేదంటే మానవ రహిత జీవితమని ఆయన అన్నారు. 1925 వ సంవత్సరంలో సనాతన హిందూ ధర్మరక్షణకై, దేశహితం కోసం డాక్టర్ కేశవరాం బలిరాం పంత్ హెడ్గేవర్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను స్థాపించా రన్నారు. స్వయంసేవకులు అనుక్షణం దేశంకోసం, సమాజహితం కోసం, హిందూధర్మ రక్షణకై కంకణ బద్ధులై ఉండాలని ఆర్.ఎస్.ఎస్ నిర్మాణ యుగదృష్ట పరమపూ జనీయ డాక్టర్ హెడ్గేవర్ స్వయం సేవకులకు శాఖలో రక్షాబంధన కార్యక్రమాన్ని నిర్వహించేవారని, డాక్టర్ జి స్వయం సేవకులు దేశ రక్షలు కట్టుకొని ప్రపంచంలో భారత్ ను 'విశ్వగురువు' స్థానంలో ఉంచడానికి దీక్షబూనాలని ఆనాడే సూచించారన్నారు. అనంతరం శాఖలో స్వయం సేవకులు ఒకరినొకరు నేను నీకు రక్ష, నీవు నాకురక్ష మనఇద్దరం కలిసి దేశానికి, ధర్మానికి రక్ష అని రక్షలు (రాఖీలు) కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ రాయికల్ ఖండ కార్యవాహ వి. స్వామి యాదవ్, జిల్లా సమరసత బాధ్యులు రవీందర్, మల్లారెడ్డి, గాజంగి అశోక్, గంగాధర్ మరియు స్వయం సేవకులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# మంకీపాక్స్‌పై WHO హెచ్చరికలు..

### అప్రమత్తమైన కేంద్రం

కరోనా తర్వాత ఇప్పుడు ప్రపంచ దేశాల్ని కలవర పెడుతున్న మంకీపాక్స్‌పై కేంద్రం అప్రమత్తమైంది. ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆఫ్రికా కేంద్రంగా వ్యాపించిన మంకీపాక్స్ (ఎంపాక్స్)పై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)హెచ్చరికలు జారీ చేసింది.
దీంతో మంకీ పాక్స్ ఆఫ్రికా నుంచి పొరుగుదేశమైన పాకిస్థాన్‌కు చేరడంతో మోదీ తక్షణ చర్యలకు సిద్ధమయ్యారు.
ఇందులో భాగంగా ఆదివారం(ఆగస్ట్18) మంకీ పాక్స్‌పై ప్రధాని మోదీ అధ్యక్షతన ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ పీకే మిశ్రా నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. వ్యాధిని త్వరగా గుర్తించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు పీకే మిశ్రా జారీ చేశారు. మంకీ పాక్స్‌ను ఎదుర్కొనే అంశంతో పాటు ముందుగానే రాష్ట్రాల్లో టెస్టింగ్ ల్యాబులు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ సూచించారని చెప్పారు.

మంకీపాక్స్ సోకిన రోగుల సంఖ్య

ఆఫ్రికా దేశాల్లో ఈ ఏడాది మంకీపాక్స్ సోకిన రోగుల సంఖ్య 18,737కి చేరింది. ఈ ఒక్క వారంలోనే 1200 కేసులు నమోదైనట్లు డబ్ల్యూహెచ్ఓ వెల్లడించింది. ప్రాణాంతకమైన క్లాడ్-1తో పాటు అన్నీ రకాల వైరస్‌లతో కలిపి ఈ గణాంకాలు విడుదల చేసినట్లు పేర్కొంది. మొత్తంగా 545 మరణాలు సంభవించాయి. ఆఫ్రికా ఖండంలో 97 శాతం కేసులు, మరణాల కేసులో కాంగోలో నమోదవుతుండగా..ఈ ఒక్క వారంలో 202 కేసులు నిర్ధారణ కాగా.. 24 మంది మృత్యువాత పడ్డారు. 12 ఆఫ్రికా దేశాల్లో మంకీపాక్స్ కేసుల్ని గుర్తించగా..మరణాల రేటు 8.2శాతంగా ఉంది. కాంగో సరిహద్దు దేశం బురుండిలో ఈ వారంలో 39కేసులు నిర్ధారణయ్యాయి. ఆఫ్రికా వెలుపల పాకిస్థాన్‌లలో మంకీపాక్స్ కేసులు వెలుగు చూశాయి.

డబ్ల్యూహెచ్ఓ అత్యవసర స్థితి

మంకీపాక్స్ విజృంభణ వేళ డబ్ల్యూహెచ్ఓ ఇప్పటికే అంతర్జాతీయంగా ఆందోళనలతో కూడిన అత్యవసర స్థితిని ప్రకటించింది. విపత్తుపై అత్యవసర కమిటీని



ఏర్పాటు చేసింది. తొలిదశలో ఆ కమిటీ సిఫార్సులను ప్రచురిస్తామని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. ఎన్‌జీవోలతో కలిసి టీకా ఉత్పత్తులను వేగవంతం చేయాలని పిలుపునిచ్చింది. అటు దక్షిణాఫ్రికాలో సమావేశమైన దక్షిణాఫ్రికా డెవలప్‌మెంట్ దేశాల ప్రతినిధులు ఖండంలో కోరలు చాస్తున్న ఎంపాక్స్‌పై చర్చించారు. డబ్ల్యూహెచ్ఓతో పాటు పలు దేశాలు వ్యాధి నియంత్రణా సంస్థలు అంతర్జాతీయ భాగస్వాములు, మంకీపాక్స్ నివారణకు కృషి చేయాలని అభ్యర్థించారు. ప్రభావ దేశాలకు సంఘీభావం, మద్దతును ప్రకటించారు.

# ఆ తక్కువ జీతం ఐటీ వాళ్లకు కాదు: కాగ్నిజెంట్ క్లారిటీ

ఫ్రెషర్లకు అత్యల్పంగా రూ. 2.52 లక్షల వార్షిక జీతం ఆఫర్ చేసినట్లు సోషల్ మీడియాలో తీవ్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొంటున్న ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ దానిపై స్పష్టత ఇచ్చింది.ఆ వేతనం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌లకు కాదని, సాధారణ డిగ్రీ హోల్డర్‌లకు మాత్రమేనని తాజాగా పేర్కొంది.తాము ఫ్రెష్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌లకు రూ. 4-12 లక్షల వేతనాన్ని అందిస్తున్నట్లు కాగ్నిజెంట్ వివరణ ఇచ్చింది.
దీంతోపాటు తమ సంస్థలో ఉద్యోగులకు శాలరీ హైక్ మరీ తక్కువగా 1 శాతమే ఇస్తున్నారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ఎగతాళిపైనా కాగ్నిజెంట్ స్పందించింది. వ్యక్తిగత పనితీరు ఆధారంగా ఇచ్చే వార్షిక ఇంక్రిమెంట్‌లలో 1-5 శాతం అనేది కనిష్ట బ్యాండ్ అని వివరించింది.కాగ్నిజెంట్ ఏటా ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్/ఐటీ గ్రాడ్యుయేట్ ఫ్రెషర్‌లను విభిన్న పాత్రల కోసం నియమించుకుం టుంది. ఈ రెండు రిక్రూట్‌మెంట్‌లు దాదాపు సమాంతరంగా నడుస్తుండటంతో మూడేళ్ల నాన్-ఇంజనీరింగ్/ఐటీ అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ హోల్డర్‌ల నియామకానికి సంబంధించిన ఫ్రెషర్‌ల శాలరీ ప్యాకేజీ సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అయింది.'నాన్ ఇంజినీరింగ్ నేపథ్యాల నుంచి 3-సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉన్న ప్రతిభావంతుల కోసం చేసిన మా ఇటీవలి జాబ్ పోస్టింగ్ వక్రీకరణకు గురైంది.ఈ జాబ్ పోస్టింగ్‌లో ఉన్న రూ. 2.52 లక్షల వార్షిక పరిహారం మూడేళ్ల సాధారణ డిగ్రీ ఉన్న అభ్యర్థులకు మాత్రమే. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల




కోసం కాదు. ఫ్రెష్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌లకు మా వార్షిక పరిహారం హైరింగ్, స్కిల్ సెట్, అడ్వాన్స్‌డ్ ఇండస్ట్రీ అక్రెడిటెడ్ సర్టిఫికేషన్‌ల కేటగిరీని బట్టి సంవత్సరానికి రూ. 4 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు ఉంటుంది" అని కాగ్నిజెంట్ అమెరికాస్ ఈవీపీ, ప్రెసిడెంట్ సూర్య గుమ్మడి తెలిపారు.

# గులాం నబీ అజాద్‌కు షాక్.. కాంగ్రెస్ గూటికి తాజ్ మొహియుద్దీన్!

శీనగర్: జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ సీఎం గులాం నబీ ఆజాద్.. డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీకి షాక్ తగిలింది. ఈ పార్టీకి చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి తాజ్ మొహియుద్దీన్ కాంగ్రెస్‌లో చేరనున్నట్టు ప్రకటించారు.'కొన్ని రోజుల్లో నేను కాంగ్రెస్ పార్టీలో చేరుతాను. ఆజాద్ సాబ్ నాకు పార్టీలో చాలా గౌరవం ఇచ్చారు. ఆజాద్ కూడా మళ్లీ కాంగ్రెస్‌లోకి రావాలని కోరుకుంటున్నా. అప్పుడు నేను పూర్తి స్థాయిలో సంతోషంగా ఉంటాను. నాకు కాంగ్రెస్ పార్టీతో సుమారు 45 ఏళ్ల అనుబంధం ఉంది. నేను మళ్లీ నా సొంత గూటికి చేరుకోబోతున్నా.అయితే నేను నా కార్యకర్తల అభిప్రాయాలను బట్టి ఈ నిర్ణయం తీసుకున్నా. వారంతా నేను కాంగ్రెస్‌లో చేరాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. అందుకే నేను మళ్లీ కాంగ్రెస్‌తో చేరనున్నాను" అని అన్నారు. ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలోని ఉరీ అసెంబ్లీ సెగ్మెంట్ మాజీ ఎమ్మెల్యే అయిన మొహియుద్దీన్ 2022 ఆగస్టులో ఆజాద్‌కు మద్దతుగా కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. అనంతరం ఆజాద్ పెట్టిన డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీలో చేరారు.గులాం నబీ ఆజాద్‌కు చెందిన డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ(డీపీఏఈప) కాంగ్రెస్‌లో విలీనం అవుతుందని కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. శనివారం తాజ్ మొహియుద్దీన్ కాంగ్రెస్ చేరనున్నట్లు ప్రకటించటంతో ఊహాగానాలు మరింతి ఎక్కువ అయ్యాయి. అయితే ప్రచారాన్ని డీపీఏపీ అధికార ప్రతినిధి సల్మాన్ నిజామీ ఖండించారు.గులాం నబీ ఆజాద్ కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టినప్పటి నుంచి ఆయనకు ఏ కాంగ్రెస్ నాయకుడు నేరుగా లేదా టెలిఫోన్ ద్వారా సంప్రదిం చలేదని స్పష్టం చేశారు. ఈ పుకార్లు పూర్తిగా నిరాధారమైనవి, అబద్ధం మాత్రమే అని అన్నారు. గందరగోళాన్ని సృష్టించి తమ పార్టీని విచ్ఛిన్నం చేయడాని ఇలాంటి ప్రచారం జరుగుతోందని తెలిపారు. ఈ ట్రాప్‌లో పార్టీ నాయకులు కార్యకర్తలు చిక్కుకోవద్దని విజ్ఞప్తి చేశారు.ఇక.. జమ్ముకశ్మీర్‌లో సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న, హరియాణాలో అక్టోబర్ 1న అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని,